క్లుప్తంగా

చురుగ్గా కోటి సంతకాల సేకరణ



జెడ్పీటీసీ గిరిబాబు, సర్పంచ్ ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ జరుగుతున్న దృశ్యం

గొలుగొండ: మెడికల్ కళాశాలలు ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం ధారాదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాలు సేకరణ చేపడుతున్నారు. ఇందులో భాగంగా చీడిగుమ్మల గ్రామంలో జడ్పీటీసీ సుర్ల గిరిబాబు, సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కళాశాలు ఇవ్వడం వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కోటి సంతకాలు సేకరించి రాష్ట్ర గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణమూర్తి, రాము, కొండబాబు, లోవ, రమణ పాల్గొన్నారు.

సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు



సర్వే సిబ్బందిని అడ్డుకున్న నిర్వాసితులు

మాకవరపాలెం: కొత్తపాలెంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను నిర్వాసితులు అడ్డుకున్నారు. ఆన్‌రాక్ భూ నిర్వాసితులైన వీరికి తామరంలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల్లో పట్టాదారులపై బుధవారం నుంచి రెవెన్యూ సిబ్బంది సర్వే చేపట్టారు. అయితే ఈ సర్వేకు మొదటి రోజే కొందరు నిర్వాసితులు అభ్యంతరం తెలిపారు. రెండో రోజు గురువారం కూడా నిర్వాసితులు సర్వే సిబ్బందిని అడ్డుకున్నారు. భూ సేకరణ సమయంలో తమకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఆ హామీలను అమలు చేశాకే సర్వే చేయాలని స్పష్టం చేశారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష దరఖాస్తు గడువు పెంపు

మాకవరపాలెం: కేంద్ర ప్రభుత్వం అందించే ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్షకు దరఖాస్తు గడువును పెంచినట్టు ఎంఈవో మూర్తి గురువారం తెలిపారు. మొదట దరఖాస్తులు చేసేందుకు ఈ నెల 14 వరకు సమయం ఇచ్చారని, మరలా గడువును ఈ నెల 25 వరకు పెంచినట్టు తెలిపారు. పూర్తి వివరాలకు 8వ తరగతి విద్యార్థులు ఆయా ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలను సంప్రదించాలన్నారు.


క్వాంటమ్ సైన్స్‌తోనే ప్రపంచ పురోగతి



గెలుపొందిన విద్యార్థులతో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

మాకవరపాలెం: ప్రపంచ పురోగతి క్వాంటమ్ సైన్స్‌తోనే సాధ్యమని ఎంఈవోలు అచ్యుతరావు, మూర్తి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్వాంటమ్ ఏజ్ బిగెన్స్, పొటన్షియాలిటీస్ అండ్ చాలెంజెస్ అనే అంశంపై విద్యార్థులు చార్ట్స్, డిజిటల్ ఎక్విప్‌మెంట్‌తో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈవోలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ టెక్నాలజీపై ఆధారపడి ఉంటుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లాస్థాయి సెమినార్‌లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ



గ్రంథాలయ అధికారికి పుస్తకాలు అందిస్తున్న రిటైర్డ్ పీడీ డా.ప్రసాద్

నర్సీపట్నం : రిటైర్డ్ పీడీ డా.ఎం.వి.డి.వి.ప్రసాద్ తన కుమారుడు విమల్ తేజ పేరు మీద పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను శాఖా గ్రంథాలయానికి గురువారం అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు పుస్తకాలను భద్రపరిచేందుకు అవసరమైన అల్మారాను సమకూర్చారు. వీటిని గ్రంథాలయ అధికారి పి.దమయంతికి అందజేశారు.

సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

దేవరాపల్లి: సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేపట్టడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు దిగుబడి సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. లచ్చన్న అన్నారు. వాకపల్లిలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. సేంద్రియ వ్యవసాయ విభాగంలో మెంటర్‌గా పనిచేస్తున్న భగత రమణ పొలాన్ని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మెంటర్లు పరిశీలించారు.

సిరులు పూయిస్తున్న బంతి



చింతపాలెంలో రైతులు సాగు చేస్తున్న బంతి పంట



గొల్లలపాలెంలో సాగులో ఉన్న బంతిపూల పంట

- మండలంలో విరివిగా బంతిపూల సాగు
- విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో అమ్మకాలు
- 5 కిలోల బ్యాగ్ పూలకు రూ.400 నుంచి రూ.500 వరకూ ధరలు
- ఇటీవల వర్షాలతో తగ్గిన పూల దిగుబడి

కె.కోటపాడు : మండలంలో మెట్ట ప్రాంత గ్రామాల్లో గల రైతులు బంతిపూల సాగును విస్తారంగా సాగు చేస్తున్నారు. ప్రధానంగా గొల్లలపాలెం, మెరక రామచంద్రపురం, కె.సంతపాలెం, ఆర్లి, కింతాడ, చింతపాలెం గ్రామాల్లో రైతులు 40 ఎకరాల్లో బంతిపూల పెంపకం చేపడుతున్నారు. మెట్ట ప్రాంత గ్రామాల్లో గల రైతులు నీటి వసతి ఉన్న పొలాల వద్ద బంతిపూలు పూయిస్తున్నారు. ప్రధానంగా కార్తీకమాసం, ధనుర్మాసంతో పాటు శుభకార్యాల సమయాల్లోను, ప్రస్తుతం అయ్యప్ప, శివ, భవానీ మాలాధారులు పూజల్లో బంతిపూల వినియోగం ఎక్కువగా ఉండడంతో డిమాండ్ బాగుంటుంది. దీంతో మంచి ధర కూడా లభిస్తుందని సాగు రైతులు ఆశిస్తున్నారు.

ఎకరాకు రూ.50వేల పెట్టుబడి

బంతిపూల పంటను సాగు చేసేందుకు ఎకరాకు కనీసం రూ.50వేల వరకూ పెట్టుబడి ఖర్చులు కానున్నట్లు సాగు రైతులు తెలుపుతున్నారు. పొలంను దుక్కులు చేసి ఎరువులు అందించడంతో పాటు బంతి నారు, గొప్పులు చేసేందుకు పెట్టుబడి ఖర్చులుగా పెట్టాల్సి ఉందని తెలుపుతున్నారు. బంతి పంట సాగు ప్రారంభించిన 30 నుండి 40 రోజుల నుండి పూల దిగుబడి ప్రారంభం కానున్నది. పూల దిగుబడి రెండు నుండి మూడు నెలల వరకూ ఉంటుందని వీరు తెలుపుతున్నారు. పంట సాగు సమయంలో బంతిపూల మొక్కల నుండి పూలను 7 మార్లు వరకూ కోతలు చేయవచ్చునని రైతులు తెలుపుతున్నారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడం వలన బంతిపూల సాగుపై ఈ ప్రభావం పడిందని సాగు రైతులు పేర్కొంటున్నారు. సాధారణ సమయాల్లో బంతి పూల మొక్కల నుండి 7 కోతలు చేసే పరిస్థితి ఉంటే అధిక వర్షాలు వలన ఈ ఏడాది కేవలం 5 సార్లు కోతలు చేసే పరిస్థితి ఎర్పడింది. 5 కిలోల బరువు గల కవర్‌లలో గల బంతిపూలకు రూ.400 నుండి రూ.500ల వరకూ మద్దతు ధర దక్కనున్నది. ఈ ఏడాది అధిక వర్షాలు కారణంగా పంటకు పెట్టిన పెట్టుబడి ఖర్చులకు, పంట దిగుబడి ద్వారా వచ్చిన పూల అమ్మకాలకు సరిపోయే పరిస్థితి ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. పండించిన బంతిపూలను పరిశర గ్రామాల్లో ప్రజలు స్థానికంగా పంట పోలం వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. మిగిలిన పూలను సాగు రైతులు విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి ప్రాంతాల్లో అమ్మకాలను చేసేందుకు తీసుకువెళ్తున్నారు.

గిరాకీ బాగుంది..



నేను 50 సెంట్లు భూమిలో బంతిపూల పంటను సాగు చేస్తున్నాను. బంతిపూలకు ప్రస్తుత సీజన్‌లో డిమాండ్ ఉండడంతో మంచి ధర పలుకుతుంది. దీంతో ఆదాయం బాగానే వస్తుంది. వర్షాలు ఎక్కువగా పడడం వల్ల పంట దిగుబడిపై కాస్త ప్రభావం పడింది. త్వరలోనే కార్తీకమాసం ప్రారంభం కానుండడంతో పూలకు డిమాండ్ మరింత పెరుగుతుంది. బంతిపూల దిగుబడి తగ్గినా ధర బాగుండడం వల్ల నష్టం రాదు.

–పల్లా పోతురాజు, గొల్లలపాలెం గ్రామం, బంతిపూల సాగు రైతు

అసంపూర్తి రోడ్లు సత్వరం పూర్తి చేయాలి



వాలాబులో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

దేవరాపల్లి : వాలాబు పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బి.దొర డిమాండ్ చేశారు. వాలాబు పంచాయతీలో పూలగరువు, బుచ్చెంపాలెం గ్రామాల్లో అసంపూర్తి నిలిచిపోయిన రోడ్ల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. దొర మాట్లాడుతూ పంచాయతీలోని పూలగరువు, రామన్నపాలెం, బుచ్చెంపాలెం, బొడ్డగుమ్మి, కోడాపల్లి, బొర్రచింత, తుమ్మలపాలెం గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు చేశారని, ఈ నిధులతో పనులు చేపడితే రూ.1.70 లక్షలు మాత్రమే బిల్లులు మంజూరు చేయడంతో పనులను కాంట్రాక్టర్లు నిలిపివేశారన్నారు. చింతలపూడి పంచాయతీలో వీరభద్రపేటకు రూ.84 లక్షలు మంజూరు చేస్తే ఎర్త్ వర్క్ పనులు మాత్రమే చేపట్టి నిలిపివేశారన్నారు. బోడిగరువు, నేరెళ్లపూడి గ్రామాలకు రూ.1.90 కోట్లతో చేపట్టిన పనులు అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

- మండల సమావేశంలో సభ్యుల ధ్వజం



ప్రజా సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సభ్యులు

దేవరాపల్లి : మండల సర్వ సభ్య సమావేశం గురువారం రసాభాసగా మారింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు రూ. 15 వేలు చొప్పున ఇస్తామన్న ప్రభుత్వం కొందరికి రూ.13వేలు, మరికొందరికి రూ. 7వేలు, రూ. 6వేలు చొప్పున జమ చేశారని, రూ. 2వేలు చొప్పున మినహాయించిన సొమ్మును పాఠశాల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించడంలేదని సభ్యులు ప్రశ్నించారు. దీనిపై ఎంఈవో–2 ఉషారాణి వివరణ ఇస్తుండగా టీడీపీకి చెందిన రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పాత్రునాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జ్‌లు గోవింద, దేముడుబాబు జోక్యం చేసుకోవడంతో ఆగ్రహించిన సభ్యులు వేదిక వద్ద బైఠాయించారు. ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం సర్ది చెప్పడంతో శాంతించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదని ఎక్సైజ్‌శాఖ హెచ్‌సీ ఎం.అప్పలనాయుడును సభ్యులు నిలదీశారు. గత సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను ఎంత మేర పరిష్కరించారో అధికారులు సమాధానం చెప్పాలని జెడ్పీటీసీ సత్యం, సర్పంచ్‌లు బాబురావు, చింతల సత్య వెంకటరమణ పట్టుబట్టారు. ఎ.కొత్తపల్లి హైస్కూల్‌కు ప్రహరీ గోడకు మంజూరైన రూ.20 లక్షలతో పనులు చేపట్టాలని, విద్యార్థుల మంచినీటి సమస్య నేటికీ పరిష్కరించలేదేమని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీలు గంగాభవానీ, సింహాచలంనాయుడు, ఎంపీడీవో సువర్ణరాజు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఏవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన పోషణ్ మాసోత్సవాలు



విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఐసీడీఎస్ పీవో శ్రీగౌరి



దొండపూడిలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

నాతవరం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలు ఉండే ఆహారం తీసుకునేలా చైతన్యం తీసుకువచ్చే బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఐసీడీఎస్ గొలుగొండ ప్రాజెక్టు అధికారి శ్రీగౌరి ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో అధిక విటమిన్లు ఉండే వంటకాలను ప్రదర్శించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలకు ప్రోత్సాహకాలు అందజేశారు.

రావికమతం : పోషకాలున్న సమీకృత ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్‌వాడీ మేడివాడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరిదేవి చెప్పారు. మండలంలో గత నెల 17వ తేదీ నుంచి ఈ నెల 16వ తేదీ గురువారం వరకు మండలంలో గల ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు నిర్వహించినట్టు తెలిపారు.

దేవరాపల్లి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జన్మిస్తారని స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జెడ్పీటీసీ కర్రి సత్యం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి బిడ్డ అపార్ ఐడీ, అందరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు కలిగి ఉండాలని సూచించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన



ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో విద్యార్థులు

రావికమతం: బ్యాంక్ లావాదేవీలపై చినపాచిల హైస్కూల్ విద్యార్థులకు గురువారం స్థానిక డీసీసీబీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా చినపాచిల హైస్కూల్ విద్యార్థులకు జిల్లా సహకార బ్యాంక్‌లో నగదు డిపాజిట్, వివిధ రకాల రుణాలు మంజూరుకు అవసరమైన పత్రాలు, సేవింగ్స్, డిపాజిట్స్ గురించి వివరించారు.

నాటుకోళ్లకు గిరాకీ



వీరనారాయణం వారపు సంతకు వచ్చిన నాటు కోళ్లు

మాడుగుల రూరల్ : వీరనారాయణం గ్రామంలో గురువారం జరిగిన వారపు సంతకు భారీగా నాటుకోళ్లు తీసుకొచ్చారు. ఈ నెల 25 వ తేదిన జరిగే నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని, ఈ వారపు సంతకు నాటుకోళ్లు భారీగా తీసుకొచ్చారు. కోడి పుంజు రూ.2వేలు నుంచి రూ 5వేల వరకు, కోడిపెట్ట రూ.500 నుంచి రూ.1000 వరకు ధరల్లో విక్రయాలు జరిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె.కోటపాడు : కె.కోటపాడు సబ్ స్టేషన్‌లో శుక్రవారం మరామ్మత్తు పనులు నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మరమ్మతు పనుల దృష్ట్యా సబ్ స్టేషన్ పరిధిలోని కె.కోటపాడు, కింతాడ, దాలివలస, మర్రివలస, గొట్లాం, కె.సంతపాలెం, మేడిచర్ల, ఆర్.ఎన్.పాలెం, పైడంపేట, ఎ.భీమవరం, పాచిలవానిపాలెం గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కల్వర్టు మరమ్మతులు పూర్తి చేయండి



కె.జె.పురం తాచేరు వంతెన వద్ద కూలిపోయిన కల్వర్టును పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలనాయుడు



శిథిలమైన కల్వర్టు లోపల భాగం

మాడుగుల రూరల్ : కె.జె.పురం గ్రామానికి పోవు ప్రధాన రహదారిలో తాచేరు వంతెన వద్ద నాలుగు రోజుల క్రితం కల్వర్టు శిథిలమయం కావడం వల్ల గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టును యుద్ధప్రాతిపదికపై మరమ్మతు చేయాలని మండల వైఎస్సార్‌సీపీ మాజీ అధ్యక్షుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం ఆయన శిథిలమైన కల్వర్టును పరిశీలించారు. ప్రధానంగా అచ్యుతాపురం బ్రాండిక్స్ వెళ్లే మహిళా కార్మికులు, విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో వీఆర్‌ఆర్ పేట వద్ద బొడ్డేరు నదిమీద కాజ్‌వే దెబ్బతిన్నడం వల్ల పాడేరు, మాడుగుల, తదితర ప్రాంతాలకు పోవు బస్సులు ఈ గ్రామం మీదుగా నడపడం వల్ల, దీనికి తోడు భారీ వాహనాలు తిరగడం మూలంగా కల్వర్టు దెబ్బతిందని తెలిపారు. వెంటనే కల్వర్టు బాగు చేయాలన్నారు.

సైన్స్ సెమినార్‌లో విజేతలు



సెమినార్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన గౌతమ్‌ను అభినందిస్తున్న ఎంఈవో దేముడమ్మ

మాడుగుల/మాడుగుల రూరల్ : స్థానిక బాలికోన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయిలో సైన్స్ సెమినార్ పోటీలు నిర్వహించారు. మండలంలో 9 హైస్కూళ్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 'క్వాంటమ్ ఏజ్ బిగిన్స్ పోటీనిటీ సాలిడ్స్ చాలెంజ్ అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో కె.జె.పురం విద్యార్థిని ఎం.గౌతమి ప్రథమ బహుమతి సాధించగా కింతలి జెడ్పీ హైస్కూలుకు చెందిన కె. లిఖిత ద్వితీయ బహుమతి సాధించింది. స్థానిక డిగ్రీ కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపన్యాసకులు శ్రీనివాస్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎంఈవోలు జి.ఈశ్వరావు, బి.దేముడమ్మ, హెచ్‌ఎం హిమబిందు, సీఆర్‌పీలు హరికృష్ణ, అచ్చుతరావు, శారద, సురేష్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన గౌతమ్, లిఖిత, శుక్రవారం కశింకోట జెడ్పీ హైస్కూల్లో జరిగే జిల్లా స్థాయి సెమినార్ పోటీలల్లో పాల్గొంటారని ఎంఈవో దేముడమ్మ తెలిపారు.

గిరిజన భూములకు రక్షణ కల్పించాలి



తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళుతున్న ఆందోళన కారులు

రోలుగుంట : భూములకు రక్షణ కల్పించి, సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మరియూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ రోడ్డులో ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి కె.గోవిందరావు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా అర్ల, పీత్రుగెడ్డ, లోసింగి, పెదగరువు, ఎం.పెదపేట, పనసలపాడు, గంగవరం గ్రామానికి చెందిన 96 కుటుంబాల వారు అటవీ భూమిలో జీడి మామిడి, అపరాలు సాగు చేసుకొని జీవనోపాధి సాగిస్తున్నారని, సాగులో ఉన్నా పట్టాలు మాత్రం ఇవ్వలేదని తెలిపారు. ప్రత్యేక డీఎల్‌సీ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ గ్రామాలకు రేషన్ పాయింటు ఏర్పాటు చేయాలని, విద్యుత్ లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. గిరిజన సంఘ నాయకులు కొర్రా కొండబాబు, గెమ్మిలి చంద్రారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల ప్రతినిధుల నియామకం

.నర్సీపట్నం : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల ప్రతినిధులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్‌టీయుసీ అధ్యక్షుడుగా అంకంరెడ్డి శ్రీను, అంగన్‌వాడీ వింగ్ అధ్యక్షురాలు షేక్ రోజా, కల్చరల్ విభాగం అధ్యక్షుడుగా సిరసపల్లి నర్సింగరావు, కళాకారుల విభాగం అధ్యక్షుడుగా కరక తాతయ్యనాయుడు, మేధావి విభాగం అధ్యక్షుడుగా చెరుకూరి సత్యనారాయణ నియమితులయ్యారు. మండల బూత్ కమిటీలకు సంబంధించి నర్సీపట్నం మున్సిపాలిటీకి పెట్ల అప్పలనాయుడు, నర్సీపట్నం రూరల్ పైల పైడియ్యనాయుడు, గొలుగొండ యలమంచిలి రఘురామ్‌చంద్రరావు, నాతవరం అడిగర్ల నాయుడు, మాకవరపాలెం రుత్తల శ్రీనివాస్ నియమితులయ్యారు. మండల మేధావుల విభాగం నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గుడివాడ లక్ష్మీరామ్, నర్సీపట్నం కూండ్రపు తాతబాబు, నాతవరం పైల పోతురాజు, గొలుగొండ జాగు రామకృష్ణ, మాకవరపాలెం వెలగా వెంకటరమణ నియమితులయ్యారు.

మాడుగుల నియోజకవర్గం

మాడుగుల రూరల్ : మాడుగుల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులను పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. మాడుగుల నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా గొర్రుపోటు సుధారాణి (దేవరాపల్లి), రైతు విభాగం అధ్యక్షుడిగా పరువాడ అప్పారావు(శశి) (చీడికాడ), బీసీ సెల్ అధ్యక్షుడిగా యడ్ల హేమంత్ కుమార్ (మాడుగుల), ఎస్.సి. సెల్ అధ్యక్షుడిగా వేచలపు సహదేవుడు(మాడుగుల), ఎస్.టి. సెల్‌కు గుమ్మడపు మహేష్ (దేవరాపల్లి), మైనార్టీ సెల్‌కు షేక్ సూర్యనారాయణ(చీడికాడ), క్రిస్టియాన్ మైనార్టీ సెల్‌కు పాతుమూడి సురేంద్రకుమార్, విద్యార్థి విభాగానికి తుమ్మల ప్రేమ్‌కుమార్, పంచాయతీరాజ్ విభాగం కర్రి గణేశ్(మాడుగుల), ఆర్.టి.ఐ విభాగం వరదపురెడ్డి అప్పలనాయుడు(పులి) (దేవరాపల్లి), వాణిజ్య విభాగం శ్రీనాధు శ్రీనివాసరావు(మాడుగుల), చేనేత విభాగం దుబా చిన గురుమూర్తి, లీగల్ సెల్ విభాగం కాళ్ల రాము(కె.జె.పురం, మాడుగుల), సోషల్ మీడియా విభాగం బాలిబోయిన రవికుమార్(మాడుగుల), దివ్యాంగుల విభాగం లెక్కల గోవింద్, వైద్య విభాగం వరదపురెడ్డి సింహాచలం నాయుడు (దేవరాపల్లి), బూత్ కమిటీ విభాగం ఏటూకురి అప్పలరాజు(రాజేష్) (కె .కోటపాడు), ఉద్యోగులు, పింఛనదారుల విభాగం రొంగలి సత్యం (దేవరాపల్లి), ప్రచార విభాగానికి అనపర్తి వెంకట సాంబమూర్తి నాయుడులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చీడికాడ మండల కమిటీ...

చీడికాడ : మండలంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన వివిధ విభాగాలకు కమిటీలను నియమిస్తూ పార్టీ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. మండల కమిటీ విభాగం అధ్యక్షునిగా గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ప్రెసిడెంట్ ఈర్లె చైతన్య, సకలా రమణ, మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా గొల్లవిల్లి స్వామినాయుడు, వైస్ ప్రెసిడెంట్లు బలిజి నాయుడు, వేచలపు కామేశ్వరరావు, మండల మహిళా విభాగం అధ్యక్షులుగా విసారపు లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌లుగా కంఠంరెడ్డి పార్వతమ్మ, గెంజి విజయ ధరణి, రైతు విభాగం అధ్యక్షుడిగా జాజిమొగ్గల ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా డోకల రాజు, తాడి వరహామూర్తి, బి.సి సెల్ అధ్యక్షుడు శరగడం సన్యాసినాయుడు, వైస్ ప్రెసిడెంట్లు కొటకల కోటేశ్వరరావు, కురచా శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సలుగు భీమునాయుడు, వైస్ ప్రెసిడెంట్లు కంటిముఖ శ్రీను, కిముడు జగన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిడతాడ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు గంటా మణికుమార్, బాలిబోయిన గంగరాజు, మైనార్టీ వింగ్ అధ్యక్షుడు షేకు సూర్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్లు షేక్ పెదబాజ్జీ, షేక్ మదీనా సాహేబ్, క్రిష్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కారెడ్ల వరహాలు, వైస్ ప్రెసిడెంట్లు గాడి గురువునాయుడు, డేవా సామ్యూల్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు మతల అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్లు వేచలపు శ్రీను, ముర్రు కోటి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు చుక్కా అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్లు శరగడం సన్యాసినాయుడు, కోడూరి సత్యవతి, సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడు అద్దేపల్లి పేరునాయుడు, వైస్ ప్రెసిడెంట్లు శరగడం సంజీవ్, జాజిమొగ్గల సతీష్, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు పుట్టా రాంకుమార్, వైస్ ప్రెసిడెంట్లు మేడిశెట్టి నాగభూషణం, పుట్టా నాగేశ్వరరావు, వాలంటీర్స్ వింగ్ అధ్యక్షుడు శిరికి బలరాం, వైస్ ప్రెసిడెంట్లు పడాల పైడినాయుడు, మిడతాడ రామకృష్ణలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది.


విద్యుత్, హౌసింగ్, రెవెన్యూ సమస్యల ఏకరువు



తన భూ సమస్య వివరించేందుకు ప్రయత్నిస్తున్న మహిళను లాగేస్తున్న పోలీసు సిబ్బంది

చీడికాడ : ప్రతిశాఖకు చెందిన మండలస్థాయి అధికారులు విధిగా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని, అలా హాజరు కాని అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హెచ్చరించారు. గురువారం ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి, కో–ఆప్షన్ సభ్యుడు షేకు సూర్యనారాయణ మాట్లాడుతూ ఇంతవరకూ వితంతు పింఛన్ల మంజూరు చేయకపోవడంపై సభలో ప్రస్తావించారు. ప్రభుత్వం ఏర్పడి నేటికి 16 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క కొత్త పింఛను మంజూరు చెయ్యలేదనిఅ న్నారు. 50 ఏళ్లకే పింఛను అన్నారు. కనీసం 60 నిండిన వారికీ పింఛనుకు దిక్కులేదని నిలదీశారు. దీనికి ఎమ్మెల్యే బండారు స్పందిస్తూ కొత్త ఫించన్లు మంజూరుకు డబ్బులు లేవని త్వరలో వాటిపై సీఎం నిర్ణయం తీసుకుంటారన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గాలని, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. హౌసింగ్‌పై దిగువ స్థాయి సిబ్బంది హాజరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్ల నిర్మాణాలను మార్చిలోగా పూర్తి చేసేలా గ్రామసభలు పెట్టి లబ్దిదారులకు వివరించాలని, ఇళ్లు పూర్తి చేయకపోతే నోటీసులు ఇచ్చి రద్దు చేయాలని అన్నారు. గ్రామాల్ల విద్యుత్ సమస్యలపైనా సభ్యులు నిలదీశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్‌శాఖ పనితీరు మార్చుకోవాలని ఏఈని హెచ్చరించారు. ఎంపీపీ జయమ్మ, ఎంపీడీవో హేమసుందర్ రావు, తహసీల్దార్ లింకన్, వైస్ ఎంపీపీలు కిముడు చిన్నమ్మలు, ధర్మిశెట్టి స్వాతి పాల్గొన్నారు. జి.కొత్తపల్లికి చెందిన ఒక కొల్లి జగదీశ్వరి అనే మహిళ తన భూ సమస్యను ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసేందుకు సభలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

గౌరమ్మకు ఘనంగా సారె



సారె కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

కె.కోటపాడు : పాచిలవానిపాలెం గ్రామంలో గౌరీపరమేశ్వరుల అనుపు కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా జరిపారు. గౌరమ్మకు గ్రామంలో గల మహిళలు సారెను సమర్పించారు. అమ్మవారికి స్వీట్లు, బూరెలు, పండ్లు, అరిటిగెలలను సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న 160 మంది మహిళలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ సొంత నగదు రూ.20వేలతో జాకెట్, రెండు గాజులు అందజేశారు.